క్లుప్తంగా

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణత



సెమిస్టర్ ఫలితాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు డిసెంబర్‌లో జరిగిన మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ డిగ్రీ సింగిల్ మేజర్ విధానంలో మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 174 మంది విద్యార్థులు హాజరు కాగా, 84 శాతంతో 146 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివదేవునిచిక్కాలలో సామాజిక సంతకాల సేకరణ



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకొల్లు అర్బన్: విజయవాడలో అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నిర్మించడం ద్వారా దళితుల ఆత్మగౌరవాన్ని సీఎం జగన్ పెంచారని మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం అన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి ఆదేశాల మేరకు శివదేవునిచిక్కాల గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం సామాజిక సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, ఉప సర్పంచ్ ఆకుల నాగమురళి, పంచాయతీ బోర్డు సభ్యుడు గూట్ల కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు ర్యాలి కాశి, ర్యాలి గరుడ వర్ధిని, ఎస్.శివన్నారాయణ, మల్లుల నరసింహస్వామి, వలంటీర్లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు




శ్రీరంగనాథరాజును సత్కరించిన దృశ్యం

పెనుగొండ: ఇలపర్రు అరుంధతీ పేట సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. గురువారం తూర్పుపాలెంలో ఇలపర్రు అరుంధతీ పేట సంఘ పెద్దలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి

మొగల్తూరు: దేశ స్వాతంత్య్రోద్యమంలో ప్రముఖ భూమిక పోషించిన లాల్ బహదూర్ శాస్త్రిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ముత్యాలపల్లికి చెందిన ప్రముఖులు పేర్కొన్నారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఎన్నో విశిష్టమైన సేవలందించారన్నారు. కార్యక్రమంలో నాగిడి రాంబాబు, స్థానికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కడిమెళ్ల శ్రీవిరించికి రాష్ట్రస్థాయి పురస్కారం



అవార్డు అందుకుంటున్న శ్రీవిరించి

నరసాపురం: నరసాపురం పట్టణానికి చెందిన యువ శతావధాని కడిమెళ్ల శ్రీవిరించికి రాష్ట్రస్థాయి పురస్కారం దక్కింది. ఏపీ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఏలూరులో జరుగుతున్న సాహిత్య సంక్రాంతి సంబరాల్లో విరించిని సత్కరించి సాహిత్య అకాడమీ చైర్మన్ పి.శ్రీలక్ష్మి చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. చిన్న వయస్సులోనే అవధాన ప్రక్రియలో రాణిస్తూ పురస్కారం దక్కించుకున్న విరించిని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అభినందించారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ చెప్పారు. పాలకొల్లు పట్టణంలోని శ్రీ ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం క్రికెట్, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులకు టి షర్టులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆనందప్రకాష్ మాట్లాడుతూ క్రీడల పట్ల యువత అభిరుచి పెంచాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. క్రికెట్ పోటీలకు పాలకొల్లు పట్టణంలో 60 టీమ్‌లు పోటీపడడం విశేషమన్నారు. పోటీల్లో పాల్గొని గెలిచిన ప్రతి టీమ్‌కు నగదు బహుమతితో పాటు షీల్డ్, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. క్రీడా మైదానంలో క్రీడాకారులు లేరని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన కొట్టి పారేశారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు జోగాడ ఉమామహేశ్వరరావు, పాలపర్తి కృపనాథ్, చెన్నున విజయ్, మున్సిపల్ డీఈ రాజ్‌కుమార్, ఏఈ సాంబశివుడు, ఎంఈవో గుమ్మళ్ల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



పీచుపాలెంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు సూచించారు. గురువారం ఆయన పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. 8వ వార్డులో జరుగుతున్న శ్మశానవాటిక పనులు, పీచుపాలెంలో జరుగుతున్న మంచినీటి ట్యాంకు పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అదే సందర్భంలో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. టెండర్లు పూర్తి చేసుకుని ఇంకా మొదలు పెట్టని పనులు ఉంటే వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ఇక సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో అన్ని వార్డుల్లో పారిశుధ్యం మరింత మెరుగ్గా నిర్వహించాలని చెప్పారు. వీధి దీపాల నిర్వహణలో లోపాలు ఉంటే సరిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా గంగాళోత్సవం

మొగల్తూరు: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాల స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 27వ పాశురాన్ని పఠించి 108 కళశాలతో కూడారై గంగాళోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు సుదర్శనం లక్ష్మీనరసింహాచార్యులు, రమేష్, రామకుమార్ ఆచార్యులు ఆధ్వర్యాన పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు.

నిత్యాన్నదానానికి విరాళం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి దాత కూచిపూడి మురళీకృష్ణ, జయప్రద దంపతులు రూ.10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు పరామర్శ



నివాళులర్పిస్తున్న శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: పెనుమంట్ర గ్రామంలో ఇటీవల మరణించిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను గురువారం సాయంత్రం మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పరామర్శించారు. వైఎస్సార్ సీపీకి చెందిన వార్డు సభ్యురాలు ఇందుకూరి సుగుణావతి, సత్యనారాయణరాజు దంపతులు ఇటీవల మృతిచెందారు. అలాగే పార్టీకి చెందిన రిటైర్డు ఏఎస్సై సత్తి నాగిరెడ్డి మాతృమూర్తి శేషారత్నం, పెనుమంట్రకు చెందిన పాస్టర్ మార్లంపూడి ఆశీర్వాదం కుమారుడు కుమార్ కూడా ఇటీవల మృతిచెందారు. ఈ ముగ్గురి ఇళ్లకు వెళ్లి ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్, గరువు సర్పంచ్ ముదునూరి నాగరాజు, ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొవ్వూరి నాగరాజు మోహన్‌రెడ్డి, పార్టీ మాజీ మండల కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, సత్తి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిగా జగనన్న పాలన

పెనుమంట్ర: అంబేడ్కర్ స్ఫూర్తిగా రాష్ట్రంలో జగనన్న సామాజిక న్యాయపాలన సాగుతోందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. గురువారం పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 19న జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు కుల,మత,రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఈది అనిత ప్రవీణ్, వైఎస్సార్ సీపీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు, ఓడూరు సర్పంచ్ బుర్రా రవికుమార్, బీసీసెల్ అధ్యక్షుడు దొంగా దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, గెడ్డం ఈశ్వరుడు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ వి.పూర్ణబాబ్జి, ఎంఈవో యు.నాగేశ్వరరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాళ్లకూరులో ఆకట్టుకున్న కుడారై



కుడారై పూజ సందర్భంగా వివిధ ఆకృతుల్లో అలంకరణ



పుష్పాలంకరణలో వేంకటేశ్వరస్వామి

కాళ్ల: మండలంలోని కాళ్లకూరులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధర్మాసం ఉత్సవాల్లో భాగంగా గురువారం కుడారై పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కుడారై అక్కరను(పాయసం) ప్రసాదాన్ని తయారు చేసి 1300 గిన్నెలతో స్వామి, అమ్మవార్లకు నివేదించారు. అనంతరం ఆలయం అర్చకులు పంచరాత్ర ఆగమం శ్రీ వైష్ణవ సంప్రదాయంలో పాశురాలను చదివారు. ఆలయంలో భీమవరం పద్మావతి వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ చిన్నారుల కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఏర్పాట్లను దేవస్థానం ఈఓ మోకా అరుణ్ కుమార్ పర్యవేక్షించారు.

యూటీఎఫ్ హర్షం

యలమంచిలి: తమ సమస్యల పరిష్కారం కోరుతూ గత నెల 16 నుంచి సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల (సీఆర్‌పీలు) సమ్మె విజయవంతం కావడంతో యూటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకులు గురువారం సీఆర్‌పీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడతూ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాటం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దండు పద్మావతి, మండల శాఖ అధ్యక్షుడు గుత్తుందీవి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తి నాయుడు, సీఆర్‌పీల నాయకులు నేతల కిరోషా, ఎన్.సూర్యప్రకాష్, ఎం.మహాలక్ష్మి, జి.సందీప్ సాగర్, ఎస్.కృపావరం, జి.రామాంజనేయులు, ఎస్.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ఆలయాల నిర్మాణం



చెరుకువాడలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ సాంబశివరావు తదితరులు

ఉండి: మండలంలోని చెరుకువాడలో రూ.2 కోట్లతో చెన్నమల్లేశ్వరస్వామి, విష్ణువు ఆలయాలు వేగంగా నిర్మాణం జరుగుతున్నాయి. దేవాదాయశాఖ నుంచి రూ.కోటి, గ్రామస్థుల విరాళాలు రూ.కోటితో నిర్మాణం ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే దేవాలయ నిర్మాణాలు పూర్తి కావస్తుండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొండవేటి సాంబశివరావు (శివయ్య) ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలో గ్రామప్రజలు తరిస్తున్నారని అన్నారు.ఇప్పటికే 80శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు.వచ్చే నెల ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించేదుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెనుమంట్ర: మార్టేరులో విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని నర్సాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సురేష్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. మార్టేరు, వెలగలేరు, నెగ్గిపూడి సత్యవరం, గ్రామాలతో పాటు పెనుమంట్ర పరిధిలో రాజీవ్ కాలనీ ఏరియాల్లో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



నరసాపురంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎంఏ అంబరీష్

నరసాపురం: సంక్రాంతి పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని నరసాపురం ఆర్డీవో ఎంఏ అంబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎక్కడైనా కోడి పందేల బరులు, పేకాట శిబిరాలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో బరులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నిఘా పెట్టి అరికట్టాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ షేక్ సయ్యద్ ఫాజిల్, నరసాపురం సీఐ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

మొగల్తూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జి.అనితా కుమారి హెచ్చరించారు. బుధవారం మొగల్తూరులో గతంలో నిర్వహించిన కోడి పందేల బరిల ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోడి పందేలను అరికట్టే చర్యల్లో భాగంగా బరిల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ శాఖల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కోడి పందేలు, పేకాటలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందేల కేసులో అరెస్ట్ అయితే ప్రతి ఏటా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆమె వెంట వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు ఉన్నారు.

కఠిన చర్యలు తప్పవు

పెనుగొండ: సంక్రాంతి పేరిట జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగొండ తహసీల్దారు ఎన్.గురుమూర్తి రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు, మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంప్రదాయ పోటీలను ప్రోత్సహించాలన్నారు. ఎక్కడా కోడి పందేలు, గుండాట వంటి జూద క్రీడలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై ఎస్ఎన్ వీవీ రమేష్, డీటీ, పోలీసులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను పాటించాలి



సంక్రాంతి సంబరాల్లో శాస్త్రవేత్తలు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

పెనుమంట్ర: విద్యార్థులు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.భరత్‌లక్ష్మి అన్నారు. మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో గురువారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన భరత్‌లక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలకు సంక్రాంతి, దీపావళి వంటి పండుగలు ఎంత దోహదపడుతున్నాయని, సంప్రదాయాలను పాటించడం ద్వారా విద్యార్థులు పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆవరణలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, భోగి మంటలను వెలిగించారు. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామభద్రరాజు, శాస్త్రవేత్తలు డాక్టర్ కేఎం దక్షిణామూర్తి, వై.సునీత, సిహెచ్ శ్రీనివాస్, ఎస్.వేరోనికా, బి.అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు



మాముడూరు సొసైటీలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీఏ పి.మురళీకృష్ణ

పెనుమంట్ర: ఎరువులు, పురుగుమందుల దుకాణదారులు మోసాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మురళీకృష్ణ హెచ్చరించారు. గురువారం ఆయన పెనుమంట్ర మండలంలో ఆలమూరు, మల్లిపూడి, సత్తారామేశ్వరం, మాముడూరు గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాకు రిజిస్టర్‌లు, ఈ–పాస్ మిషన్లు, సక్రమంగా ఉంచుకోవాలని, రైతులకు ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తూ బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన సూచించారు. దుకాణదారులు అక్రమాలకు పాల్పడితే అమ్మకాలు నిలిపివేస్తామని, ప్రతి ఒక్కరూ దుకాణాల్లో ఓ ఫారంలు, పీసీలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాముడూరు సహకార సంఘంలో ఓ ఫారం లేకుండా ఇఫ్‌కో కంపెనీకి చెందిన లిక్విడ్ యూరియా అమ్మకాలను నిలిపి వేయించారు. కంపెనీ నుంచి ఓ ఫారం తెచ్చిన అనంతరమే అమ్మకాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. తనిఖీల్లో ఇరగవరం మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు, పెనుమంట్ర ఏఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హాజరుకావాలి



ఆచంటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యాన విజయవాడలో ఈనెల 19న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆచంటలో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉల్లం రామానుజం, తపెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవిరెడ్డి రాంబాబు, మనవర్తి విజయకుమార్, వస్కా ఉమేష్, ఎం.నాని, బాలిన వీరాస్వామి, ఆరుపల్లి సత్యనారాయణ, శీలం చిట్టియ్య, బండి పద్మామోహనరావు, పీతల నాగేశ్వరరావు, గుత్తుల రామకృష్ణ, గుబ్బల వరలక్ష్మి, బండి మహేష్, డి.ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మహిళలు అండగా నిలవాలి



భీమవరం 9వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక 9వ వార్డులో వేండ్ర విజయదుర్గ ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం జరిగింది. ముందుగా వార్డులో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వెంకటస్వామి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు, పేదల పక్షపాతిగా తన పాలనలో వారికి ఎంతో మేలు చేశారన్నారు. మహిళలు జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాజకీయ, ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతారన్నారు. పేదలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు తోట భోగాయ్య, నాయకులు కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, మానేపల్లి నాగన్నబాబు, గంటా సుందర్ కుమార్, నల్లం రాంబాబు, పాలవెలి మంగ, అల్లూరి నాగవల్లీ, పెన్నాడ శ్రీను, పాలపర్తి జోనా, ఉద్దరాజు రామకృష్ణ వర్మ, ముల్లి నరసింహమూర్తి, కానుబోయిన వెంకటరమణ, పెన్నాడ శ్రీను, గాదిరాజు రామరాజు, బడుగు అశోక్, ముఖ్య నరసింహమూర్తి, తుళ్లూరు చంటి, మెట్ట మురళి, పిల్లి మునలయ్య, వేండ్ర జయరాం, నందమూరి ఆంజనేయులు, పెన్నాడ శ్రీను, చెల్లంకి గిరి, స్వామి, బొత్స ధర్మ, సర్వేపల్లి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు



పెద కాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కోలాట నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆకివీడు: మండలంలోని పెద కాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సంబంరాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం అత్యంత ఆనందోత్సాహాలతో సంబరాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు సంబరాల్లో పాల్గొన్నారు. నృత్య ప్రదర్శనలు, కోలాటం, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు, గంగిరెద్దులతో నృత్యాలు, ఆశీర్వాదాలు పొందారు. పిండి వంటలతో విందారగించారు.

డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో..

భీమవరం: భీమవరం డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. విద్యార్థులకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి భోగి మంటలు వేసి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కళాశాల యాజమాన్యం ఆధ్వర్యాన విద్యార్థులకు అన్ని పండగల విశిష్టతను తెలియజేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజన్ కుమార్, చెరుకువాడ రంగసాయి, కె.శిరీష, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.